

రైతు సేవా కేంద్రంలో జెసి చిన్న రాముడు తనిఖీ

ప్రజాశక్తి-చాగల్లు

నెలటూరులో రైతు సేవా కేంద్రాన్ని (ఆర్ఎస్‌కె) జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు శనివారం తనిఖీ చేశారు. నెలటూరులోని రైతు సేవా కేంద్రాన్ని పౌర సరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో భాగంగా ముందస్తుగా జిల్లాలోని అన్ని 'ఆర్ఎస్‌కెలలో మౌలిక సదుపాయాలు, అనుబంధ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల మేనేజర్ టి.రాధిక, ఎడి ఎం.సునీల్ వినయ్, చాగల్లు తహాశీల్దారు ఎం.మెరికమ్మ పాల్గొన్నారు.

అన్నదాతలపై సాగు భారం

- ఏటా పెరుగుతున్న పెట్టుబడి ఖర్చు
- భరోసా కోసం అన్నదాతల ఎదురు చూపు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ సాగు ప్రారంభమైనా ఏటా పెరుగుతున్న పెట్టుబడి ఖర్చుతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ట్రాక్టర్లు, యంత్రాల అద్దెలు ఏటా పెరగడంతో పెట్టుబడులు పెరిగి వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొన్నది. గత రబీ పంటకు ప్రస్తుత ఖరీఫ్‌కు ఎకరాకు అక్షరాలా రూ.5,000కు పైగా ధరలు పెరిగినట్లు రాజమహేంద్రవర రూరల్‌కు చెందిన ఓ రైతు వివరించారు. ఒకప్పుడు పల్లెల్లో ఇళ్ల ఎదుట కాడెద్దులు, పశువులు, వ్యవసాయ సామగ్రి కనిపించేవి. కాలక్రమేణా ఎడ్ల పోషణ భారంగా మారడంతో సేద్యపు ఎడ్లు, పనిముట్ల స్థానాన్ని ట్రాక్టర్లు, యంత్రాలు ఆక్రమించాయి. దుక్కి దున్నడం మొదలు పంట కోత వరకు, మందుల పిచికారీ కోసం కూడా యంత్రాలపైనే ఆధారపడక తప్పడం లేదు. నిత్యం పెరుగుతున్న డీజిల్ ధరలు ఇప్పుడు రైతులకు అదనపు భారంగా మారుతున్నాయి. రైతులు పాత పద్ధతుల్లో సాగు చేయలేక కొత్త పద్ధతులు అందుకోలేక సతమతమవుతున్నారు. చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రతి ఏటా ఖర్చులు పెరగడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఏటా ఖర్చులు పెరుగుతున్నాయి

డీజిల్ ధరలతో పాటు ఎరువుల ధరలూ ప్రతి ఏటా పెరుగుతున్నాయి. ఆ స్థాయిలో దిగుబడులు రావడం లేదు. ఈ నేపథ్యంలో వ్యవసాయం ప్రతి ఏటా సంక్షోభంలోకి వెళ్లిపోతోంది. ప్రస్తుతం పెరిగిన ధరల కారణంగా ట్రాక్టర్‌తో 3 ఎకరాలు దున్నటానికి పదివేలకుపైగా ఖర్చు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను నామమాత్రంగా పెంచింది. కానీ మిగతా అన్నిటికీ విపరీతమైన ఖర్చులవుతున్నాయి. ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతులకు భరోసా కల్గించేలా సాయం అందించాలి.

- కె.వెంకటేశ్వరరావు, వరి రైతు కోరుకొండ.

ఎకరా సాగుకు రూ.30,000

ఏరువాక పౌర్ణమి నుంచి రైతులు వడివడిగా సాగు ప్రారంభించటం పరిపాటి. ఇటీవల వరదలు, అధిక వర్షాల కారణంగా నారు దశలో పంట నష్టం జరిగింది. అధికారుల గణాంకాల ప్రకారం నూతనంగా ఏర్పడిన తూర్పు గోదావరి జిల్లాలో 1.56 లక్షల ఎకరాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు జరుగుతుందని అంచనా. ఒకొక్క ఎకరా సాగుకు అక్షరాలా రూ.30 వేలకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఎకరా సాగుకు నాలుగుసార్లు దుక్కులకు రూ.4600, విత్తనాలు, నార్లు, దశల వారీ కూలీల ఖర్చులు మరో రూ.7,000 ఖర్చవుతోంది. కోత ఖర్చులు రూ8800, ఎరువులకు రూ.6200, తొలి దశలో ఎరువులు, పురుగుల మందులకు రూ.3600 ఖర్చు అవుతుంది. కౌలు రైతులకు భూమి కౌలు అదనంగా మారుతోంది. మొత్తం సాగు ఖర్చుల్లో 60 శాతానికిపైగా యంత్ర వినియోగానికి, రసాయనిక ఎరువులు, పురుగుల మందులకు ఖర్చు చేస్తున్నట్టు స్పష్టమవుతోంది. ప్రభుత్వాలు ఒకవైపు యాంత్రీకరణ వైపు దృష్టి సారించాలని సూచిస్తుండగా రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు రైతుల నడ్డి విరుస్తున్నాయి. దీంతో రైతులు సాగు విషయంలో మల్లగుల్లాలు పడుతున్నారు. నేల తల్లిని నమ్ముకున్న అన్నదాతలు ఏటా వ్యవసాయంలో నష్టాలే చవిచూస్తున్నారు. దుక్కులు దున్నడం మొదలుకుని పంటలు చేతికి వచ్చేంత వరకు యంత్రాలతోనే పనులు చేయించే రైతులకు పెట్టుబడి భారంగా మారుతుంది.

రైతు భరోసా కోసం ఎదురు చూపులు



రైతు భరోసా కోసం జిల్లాలో రైతులు ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం పిఎం కిసాన్, రైతు భరోసా పేరుతో రూ.13,500 అందించేంది. రైతుల కోసం కూటమి ప్రభుత్వం రైతు భరోసా ప్రకటించినప్పటికీ ఇప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోలేదు. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు చుక్కలనంటుతున్నాయి. లీటరు పెట్రోల్ రూ.110కి చేరింది. డీజిల్ ధర రూ.97 దాటిపోయింది. ట్రాక్టర్‌తో దుక్కి దున్నించడానికి పనిని బట్టి గంటకు అద్దె తీసుకుంటున్నారు. కల్టివేటర్‌కు, డిస్కులతో దున్నితే, రోటోవేటర్, ప్లవ్ వేసేందుకు ఛార్జీలు పెరిగిపోయాయి. ఒక ఎకరానికి సాగు చేసేందుకు రైతుకు కేవలం ట్రాక్టర్ దున్నడానికి అదనంగా రూ.రెండు వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎకరం భూమి దున్ని సాగు చేసేందుకు రూ.10 వేల వరకు ఖర్చవుతుంది. నిత్యం డీజిల్ ధరలు పెరగడంతో ట్రాక్టర్ల ఛార్జీలు పెరిగాయని రైతులు వాపోతున్నారు. గడిచిన వానాకాలం, రబీతో పోలిస్తే ప్రస్తుతం పంటల సాగుకు పెట్టుబడి ఖర్చు పెరిగింది. సొంత భూమి కలిగిన రైతుకు ఎకరా వరి సాగుకు రూ.30,000 పెట్టుబడి ఖర్చు కాగా కౌలు రైతులకు మరో రూ.10, 000 అదనపు ఖర్చు పెరుగుతోంది. ఆరుగాలం కష్టం చేసినా ఆదాయం రాకపోగా నష్టాలు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవదేన వ్యక్తం చేస్తున్నారు.

కడియపులంక కెనాల్‌లో బోటు విహారం

ప్రజాశక్తి-కడియం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

జిల్లాలో ఎకో టూరిజం అభివద్ధి ప్రణాళికలో భాగంగా పొట్టిలంక గ్రామం నుంచి కడియపులంక వరకు కెనాల్‌లో బోటు విహారం చేసే విధానంలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినట్టు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. శనివారం ఉదయం పర్యాటకశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ కడియం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి, జిల్లా పర్యటక అధికారులకు సూచనలు చేస్తూ తూర్పు గోదావరి జిల్లాలో పర్యాటకపరంగా మరింత అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తగిన ప్రతిపాదనలను అందజేయాలన్నారు. అందులో భాగంగా ఎకో టూరిజంపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఇటీవల కడియపు నర్సరీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు. మరింత మంది పర్యాటకులను ఆకర్షించే రీతిలో బోటింగ్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉందన్నారు. అందుకు అనుగుణంగా పొట్టిలంక గ్రామం నుంచి కడియపులంక గ్రామం వరకు కెనాల్‌లో బోటింగ్‌కు అనుగుణంగా ప్రతిపాదనలను, డిపిఆర్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రవేటు భాగస్వామ్యంతో ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అందులో భాగంగా సుందరీకరణ, గ్రీనరీ, ఆర్చింగ్ పాయింట్స్, రెస్టారెంట్ తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట పర్యాటక శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం, తహాశీల్దార్ కె.పోసి బాబు, ఎంపిడిఒ కె.రత్నకుమారి పాల్గొన్నారు.

చెత్త నియంత్రణ ఇంటి నుంచే ప్రారంభం కావాలి

ప్రజాశక్తి - రాజామహేంద్రవరం రూరల్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి సునీత, కలెక్టర్ ప్రశాంతి

శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన వ్యర్థాల నిర్వహణ, ఆర్థిక వ్యవస్థ పట్ల సుస్థిరం మరియు వనరుల సామర్థ్యంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి డి.నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణ స్థిరత్వం కోసం చాలా కీలకమన్నారు. వ్యర్థ పదార్థాల నిర్వహణ సేవలలో రీసైక్లింగ్ కీలకమైన అంశం అన్నారు. చెత్త నియంత్రణ ఇంటి నుంచే ప్రారంభం కావాలని, అప్పుడే గ్రామ పట్టణ ప్రాంతాలు కాలుష్య రహితంగా ఉంటాయన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ శానిటేషన్ ప్రక్రియ అనేది ఒక డిపార్ట్మెంట్ కో వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, ఇది సమాజ బాధ్యతని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిశుభ్రత, కాలుష్య రహిత సమాజం కొరకు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఒ రాంబాబు, ఎంహెచ్ఒ వినూత్న పాల్గొన్నారు.

రైతులకు పాడి పరిశ్రమ అవసరం

ప్రజాశక్తి-కడియం

రైతు బాగుండాలి అంటే వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ కూడా ఉండాలని రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మండలం లోని దుళ్ల గ్రామంలో పశువుల ఆసుపత్రి, రైతు భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖపై ప్రత్యేక దృష్టి సారించి 87 రకాల పథకాలు అమలు చేస్తోందని, ఈ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం తన బాధ్యతగా పశు సంరక్షణ కోసం నష్టపరిహారం అందించేలా ఇన్సూరెన్స్ కూడా చేస్తోందన్నారు. గత జగన్ ప్రభుత్వం కనీసం ఇన్సూరెన్స్ కూడా చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. పశువులకు ఆసుపత్రిలో టీకాలు మందులు ఉచితంగా అందిస్తున్నారని, పశు వైద్యులు జీవాలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-తాళ్లపూడి

నేటి విద్యార్థి లోకం సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండడంతో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్ఐ. టి. రామకృష్ణ సూచించారు. తాళ్లపూడిలోని శ్రీ కరిబండి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సైబర్ నేరాలు, మొబైల్ యాప్‌లకు గురికాకుండా ఉండేలా కళాశాల ప్రాంగణంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనేకమంది నేరగాళ్ల మోసగాళ్లు అనవసర లింక్‌లు పంపించి తరువాత బ్లాక్ మెయిల్ చేయడంతో పాటు, ఒటిపి లింకుతో బ్యాంకు ఖాతాల్లోని సొమ్ములు కాజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.మురళి వైస్ ప్రిన్సిపల్ డి.మాధవరావు కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలువురికి ఉచితంగా వైద్య సేవలు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గారపాటి బాబూరావు, గారపాటి ప్రసాద్ సహకారంతో ఉచిత కంటి వైద్య సేవలు అందించినట్లు జెడ్‌పి హైస్కూల్ ఎస్ఎంఎస్ అధ్యక్షుడు కె.శ్యామ్‌బాబు తెలిపారు. ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్కూల్ చైర్మన్ సోలా సతీష్, టిడిపి నాయకులు గారపాటి మోహన్, గారపాటి కృష్ణ, దేమేటి వేణు, దేమేటి శ్రీను పాల్గొన్నారు

అభివృద్ధికి కట్టుబడి ఉన్నా : ఎంఎల్ఎ ముప్పిడి

ప్రజాశక్తి-తాళ్లపూడి



తాడిపూడిలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు

సార్వత్రిక ఎన్నికల్లో తాడిపూడి గ్రామం నుంచి తనకు భారీ మెజార్టీ లభించిందని గ్రామ ప్రజల అభిమానం ఎన్నటికీ మరువలేనని గ్రామాభివద్ధికి కట్టుబడి ఉంటానని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు నామా కొండబాబు ఆహ్వానం మేరకు శనివారం ఎంఎల్ఎ శనివారం తాడిపూడి వచ్చారు. ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముప్పిడి మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే ఈ ప్రాంత సమస్యలు గుర్తించానన్నారు. కొవ్వాడ కాలువ కాజ్ వే నిర్మాణం రైతులు ప్రతి సంవత్సరం ఎదుర్కొనే సాగునీటి సమస్య పుంత రోడ్ల నిర్మాణం వంటి అనేక సమస్యలు గుర్తించానని వీటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. గ్రామానికి వచ్చిన ఎంఎల్ఎకు టిడిపి నాయకులతో పాటు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ నాయకులు కంఠమణి రామకృష్ణ, నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, నామా శ్రీరాములు, గ్రామ అధ్యక్షులు నామా సత్యనారాయణ, యువగళం జిల్లా నాయకులు కాకర్ల సత్యేంద్ర, జనసేన మండల శాఖ అధ్యక్షులు గంటా కృష్ణ, జనసేన నాయకులు సిహెచ్.బంగార్రాజు, మణికంఠ, యండపల్లి శేఖర్, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి



భవనం వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

విద్యుదాఘాతంతో కృష్ణాజిల్లా బిళ్లపాడు గ్రామానికి చెందిన తురక లీల దుర్గా కార్తీక్ (20) అనే కార్మికుడు మృతి చెందిన సంఘటన తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శుక్రవారం చోటు చేసుకుంది. నగరంలోని దానవాయిపేటలో డాక్టర్ చందన లాస్కిన్ ఆసుపత్రి భవన నిర్మాణంలో జాన్సన్స్ కంపెనీ ఆధ్వర్యంలో లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు కార్మికుడు నగరానికి వచ్చినట్లు తెలిసింది. భవన నిర్మాణ అవసరాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ లిఫ్ట్‌కు తగలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కార్మికుని జిజిహెచ్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు ధర్నా

మృతుని కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన భవనం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరబాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) పరిధిలో ఇటీవల విస్తృతంగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఆయా నిర్మాణాల కోసం పని చేస్తున్న కార్మకులకు ఎటువంటి సదుపాయాలూ కల్పించడం లేదన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సదుపాయం, ప్రమాదాలు జరిగినపుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకునేందుకు సేఫ్టీమెజర్స్ కల్పించడంలో యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పర్యవేక్షించాల్సిన రుడా, మున్సిపల్ కార్పొరేషన్, కార్మిక శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి జాన్సన్ కంపెనీ నుంచి రూ.5,40,000, ఆసుపత్రి డాక్టర్ రూ.50,000, పనికి తీసుకువచ్చిన కాంట్రాక్టర్ రూ.1,00,000, మొత్తం రూ.6,90,000 ఇచ్చారు. ఈ ఆందోళనలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వరదా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కడియం



విద్యార్థులతో ఫౌండేషన్ సభ్యులు, ఉద్యోగులు

పులిచింతల ప్రాజెక్టు సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్న కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి వరదా సుబ్బారావు మూడు సంవత్సరాలుగా పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తున్నారు. తన తల్లిదండ్రులైన వరద దుర్గారావు, లక్ష్మి, భార్య కమలతో కలిసి 25 మంది విద్యార్థులకు నగదు, ప్రశంశా పత్రాలు అందించి మెడల్స్‌తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఇఒ కె.వాసుదేవరావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ఎందులోనూ తక్కువ కాదని, ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తోందని, బాగా చదువుకుంటే ఇలాంటి ప్రోత్సాహక బహుమతులు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు ఇస్తున్నాయని తెలిపారు. వరదా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. గత సంవత్సరం పదో తరగతిలో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థుల తల్లులను ఘనంగా సత్కరించి నగదు బహుమతులను అందించారు. గత సంవత్సరం పదో తరగతిలో 550 మార్కులు దాటిన ఇద్దరికి రూ.2000 చొప్పున, 500 మార్కులు దాటిన 15 మందికి రూ.1500 వందల చొప్పున, 6 నుండి 9 తరగతులో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు రూ.1500, రూ.1000 చొప్పున నగదు, ప్రశంశా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పోసిబాబు, ఎంపిడిఒ రత్నకుమారి హెచ్ఎం సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలువురు రైతులకు విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి- గోకవరం

కృష్ణునిపాలెం పంచాయతీ వెంకటాపురంలో వ్యవసాయ శాఖ ఆత్మ పీడీ జ్యోతిర్మయి, రిలయన్స్ ఫౌండేషన్ నాగేశ్వరరావు, జయశ్రీ ఆధ్వర్యంలో 40 మంది రైతులకు రాగులు, విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరూ కూడా రాగి పంటను వేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆదాయం పెంపొందించుకోవాలని రైతులుకకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రకతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌పి గ్యాస్ వర్కర్స్ సమస్యలపై వినతి

ప్రజాశక్తి-గోకవరం



వినతిపత్రం అందజేస్తున్న వర్కర్స్ యూనియన్ నాయకులు

గోకవరం మండల పరిధిలోని హెచ్‌పిసిఎల్ రాజమహేంద్రవరం ఎల్‌పిజి ప్లాంట్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ తమ సమస్యలపై రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మిత్తిరెడ్డి సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి ఫైలి నాని మాట్లాడుతూ ప్లాంట్‌లో 2008 నుంచి సుమారు 200 మంది పని చేస్తున్నామని తెలిపారు. అనేక ధర్నాలు, ర్యాలీలు చేసి పబ్లిక్ హాలిడేస్, ఓవర్ టైం డ్యూటీ, పిఎఫ్, ఇఎస్ఐ, లీవ్ బోనస్ సాధించు కున్నామన్నారు. 2021 వరకు అవన్నీ కొనసాగాయని, ఆ తర్వాత నుండి అవి అమలు చేయడం లేదన్నారుఎ. కొంతమందికి పిఎఫ్ ఈఎస్ఐ లేకుండా పని చేయించు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జి.త్రిమూర్తులు, ఆర్.ఏసుబాబు, కె.సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, గంగేశ్వరవు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పిల్లల సమస్యలపై చికిత్సా కేంద్రం

రాజమహేంద్రవరం రూరల్ : పిల్లల సమస్యలకు సత్వర చికిత్స కేంద్రంలో అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా 4 ప్రధాన లోపాలతో బాధ పడుతున్న పిల్లలకు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సత్వర చికిత్సా కేంద్రంలో తగిన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.

వర్రే పట్టాభి రామన్న కన్నుమూత

కడియం : మండపేట పట్టణంలోని విద్యావికాస్ విద్యా సంస్థల చైర్మన్ వర్రే పట్టాభిరామన్న (87) శనివారం కన్నుమూశారు. ఆయన మరణాంతరం నేత్రదానం చేసి మరో ఇద్దరికి కంటి చూపును ప్రసాదించారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల ఎంఎల్ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ సంతాపం తెలిపారు.

పున్నమ్మ కుటుంబాన్ని ఆదుకుంటాము

నల్లజర్ల : కుటుంబానికి ఆధారమైన భర్త చనిపోవడంతో ఆశా కార్యకర్త పున్నమ్మ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు హామీ ఇచ్చారు. మండలంలోని ముసళ్ళగుంటలో ఆశా కార్యకర్త కోట పున్నమ్మ భర్త బాబు తీవ్రమైన అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. పున్నమ్మ కుటుంబాన్ని ఎంఎల్ఎ శనివారం పరామర్శించారు. ఎంఎల్ఎ వెంట తాతిన సత్యనారాయణ, యుద్ధనపూడి బ్రహ్మారాజు, ఏలేటి సత్యనారాయణ, నందమూరి రామకృష్ణ, ఆయినపూడి రత్నాజీరావు, కండెపు శ్రీనివాసరావు, జివివి.ప్రసాద్ ఉన్నారు.

ఆదర్శలో ఔషధ మొక్కలపై జాతీయ సదస్సు

ప్రజాశక్తి- గోకవరం

కొత్తపల్లి ఆదర్శ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు ఆధ్వర్యంలో ఔషధ మొక్కలపై శనివారం జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ అచ్యుత కుమార్, డాక్టర్ బాలకృష్ణయ్య, భాను కిరణ్ మాట్లాడుతూ పురాతన ఆయుర్వేద పద్ధతిలో ఉపయోగించే గానుగ నూనెతో మర్ధన, తులసితో జలుబు దగ్గు నివారణ మార్గాలు, కొబ్బరి నూనెతో ఆయిల్ పుల్లింగ్ వంటి వాటిని వివరించారు. విద్యాసంస్థల అధినేత పి.కనకరాజు, సెక్రటరీ నాగమణి, డైరెక్టర్ హారిక సంతోష్, కో ఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం కామేష్, ప్రేమ కుమార్, పైడ్రాజు, విజయకుమార్, గణేష్, రెడ్డి, నవీన్, సంకీర్తన, దీప్తి రామలక్ష్మి, దీపిక పాల్గొన్నారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

డ్రగ్స్, మత్తు పదార్థాల అనర్థాలపై ధవళేశ్వరంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం సిఐ గణేష్ అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ రమేష్ పాల్గొన్నారు.

భాష్యం విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి


సైబర్ నేరాలపై దేవరపల్లి భాష్యం స్కూల్లో విద్యార్థులకు ఎఎస్ఐ ఆదినారాయణ, కానిస్టేబుల్ వి.శివనారాయణ శనివారం అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు ఏవిధంగా మోసాలకు పాల్పడతారు, వాటి బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ళ బారిన పడితే 1930 అనే టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ఛాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలకు రాట ముహూర్తం

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో గణేష్ చౌక్ సెంటర్లో పూజ గణపతి, కుమారస్వామి ఆలయంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం రాట ముహూర్తం ఘనంగా నిర్వహించారు. ఆలయం ముందు మామిడి తోరణాలు, పసుపు కుంకుమలతో అలంకరించిన రాటను ప్రతిష్టించారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి గణపతి నవరాత్రుల ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ పట్టణంలో ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఆటంకాలు లేకుండా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కారింకి సాయిబాబు, నిడదవోలు సిఐ వి.శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, పట్టణ జనసేన అధ్యక్షుడు రంగా రమేష్, కౌన్సిలర్లు పువ్వుల రతీదేవి, కొత్తపల్లి సుప్రియ, గోపిరెడ్డి శ్రీనివాస్, ఎండి ఫయాజ్, ఆలమూరు రాజా, ఎస్‌కె.పాషా, మద్దుకూరి శ్రీనివాసరావు, సరిదే సత్యం, తోలేటి కోటేశ్వరరావు, లక్కంసాని సూర్యారావు, ముప్పనబోయిన గంగాధర్, దుళ్ళ మురళి, పూసల అబ్బులు సింహాద్రి వాసు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో హెచ్‌సికి గాయాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలో అనాతవరం గ్రామానికి చెందిన మట్టపర్తి వీర వెంకట సత్యనారాయణ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గా ముమ్మిడివరం స్టేషన్ పరిధిలో పని చేస్తున్నారు. శనివారం ఉదయం మోటార్ సైకిల్ పై స్వగ్రామం అయిన అనాతవరం వాసంశెట్టిపాలెం వెళ్తుండగా అతనిని కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన అతని స్థానికులు అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ జి.భైరవ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మోటార్ బైక్ చోరీ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇంటి ఆవరణలో పెట్టిన మోటార్ బైక్ (బుల్లెట్) చోరీ అయినట్లు బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ముమ్మిడివరం పోలీసులు తెలిపారు. నగర పంచాయతీ పెద్ద వంతెన సమీపానికి చెందిన పిల్లి నాగరాజుకు చెందిన మోటారు బైక్‌ను శుక్రవారం రాత్రి ఇంటి ఆవరణలో ఉంచి తాళం వేశాడు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌ను దొంగిలించుకుపోయారు. దీనిపై ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - చాగల్లు

మహిళ మెడలో గుర్తు తెలియని వ్యక్తులు గొలుసు చోరీ చేసిన సంఘటన చోటు చేసుకుంది. కొవ్వూరు మండలం పసివేదల గ్రామం నుంచి గారపాటి సంపూర్ణ ప్రభావతి వాకింగ్‌కు వెళుతుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న సుమారు ఆరు కాసుల బంగారు తాడును తెంపుకుని ఆమెను పక్కకు నెట్టి వేసి వెళ్లిపోయారు. ఆమె ఫిర్యాదు మేరకు చాగల్లు ఎస్ఐ కె.నరేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ భద్రతతో ఆదిత్య ఒప్పందం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం: ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ విభాగం విశాఖ చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ సైబర్ భద్రతతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎస్.సుగుణారెడ్డి, ప్రిన్సిపల్ విలాస్ అనిల్ చవాన్, సైబర్ భద్రత కంపెనీ వ్యవస్థాపకులు రవిశర్మ పట్నాల, బి.ఉదయ్‌నారాయణ, డి.సాయిజస్వంత్ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ కెరీర్‌లో సాంకేతిక నైపుణ్యాలను విస్తరించే ఇంటర్న్‌షిప్, శిక్షణా కార్యక్రమాలను అందించేందుకు దోహదం చేస్తుందని డాక్టర్ సుగుణా రెడ్డి అన్నారు.

యానాం వార్తలు



ఫెల్లమ్ ఫార్మా కంపెనీ వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ఫార్మా పరిశ్రమల వద్ద సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - యానాం

యానాం పారిశ్రామిక వాడలోని గ్రీన్ పార్క్, సెల్లం పరిశ్రమల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు గుడే దర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల ప్రాణాలకు విలువ ఇచ్చి అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు అధికం అవుతున్నాయని అన్నారు. పరిశ్రమల్లో నాణ్యత లేని పరికరాలు వినియోగం, తక్కువ వేతనాలతో నైపుణ్యం లేని కార్మికులను పెట్టి పని చేయించడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యానాం ఫార్మా ఇతర కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యానాం సిఐటియు కన్వీనర్ కుంచె సత్యనారాయణ, ఇళ్ల శ్రీనివాసరావు, సబ్బతి రాంబాబు, దాసరి రాజు, కె దొరబాబు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 37 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో వివిధ ట్రేడ్లలో శిక్షణ పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన జాబ్‌మేళాలో 37 మందికి ఉద్యోగాలు వచ్చాయని కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ తెలిపారు. చెన్నై, హైదరాబాద్‌కు చెందిన ఎల్ అండ్ టి, ప్రీమియర్ సోలార్ తదితర కంపెనీలలో ఎలక్ట్రానిక్స్ మెకానిక్ గ్రూప్ నుంచి 14 మంది, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ నుంచి 9 మంది, ఎలక్ట్రీషియన్ గ్రూప్ నుంచి 14 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఈనెల 27 లోపు ఆయా కంపెనీలలో ఎంపికైన వారు జాయిన్ అవుతారన్నారు.

కిరాణా దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాండ్రేగులలో ఓ కిరాణా దుకాణంలో లైసెన్స్ లేకుండా పురుగుమందులు, ఎరువులు అమ్ముతున్నారని వచ్చిన వార్తలపై మండల వ్యవసాయ అధికారి ఆర్.శ్రీరామ్ శనివారం తనిఖీ చేశారు. కిరాణా దుకాణంలో ఎటువంటి పురుగుమందులు, ఎరువులు అమ్మిన ఆధారాలు లభించలేదని ఆయన వెల్లడించారు.

కలకలం..కలవరం...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కలకత్తాలో జరిగిన అత్యాచార ఘటనకు వ్యతిరేకంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజా సంఘాలు చేపట్టిన నిరసనలు మిన్నంటాయి. జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాలలోనూ విద్యార్థి, ఉపాధ్యాయ, మహిళా సంఘాలు నిర్వహించిన ర్యాలీలలో సామాన్య ప్రజలు సైతం భాగస్వాములయ్యారు. మరోవైపు వైద్య రంగంలో పనిచేసే తమకు పని ప్రదేశాలలో భద్రత కరువైందంటూ జూనియర్ డాక్టర్లు, వైద్యులు చేపట్టిన ఆందోళనలతో వైద్య సేవలకు అంతరాయం కలిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 24 గంటల నిరసన కార్యక్రమానికి మెడికల్ రిప్రజంటేటివ్స్ సంఘాలు సైతం మద్దతు తెలిపి తమ నిరసనను వ్యక్తం చేశారు. కారకులైన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది.

సాగునీటి కోసం రైతుల అవస్థలు

పాలకుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. ఖరీఫ్ ప్రారంభ దశలోనే సాగునీటికి ఇబ్బందులు తప్పడంలేదు. తాళ్లరేవు, రామచంద్రాపురం తదితర మండలాల్లో ఇప్పటికే పైర్లు ఎండుముఖం పట్టడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గోదావరి చెంతనే ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా సాగు నీటికి ఇబ్బందులు ఎదురౌతున్నాయి. కాల్వల ఆధు నీకరణ, డ్రెయిన్‌ల నిర్వహణ, తూటుకాడ తొలగింపు, కాల్వల గేట్లు మరమ్మతులు వంటి కీలకమైన పనులు గత కొన్నేళ్లుగా అటకెక్కాయి. దీంతో శివారుకు నీరు చేరే పరిస్థితి క్రమ క్రమంగా దూరమతువుతోంది. తాజాగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తూటుకాడ తొలగిం పునకు ఇటీవల నిధులు విడుదల చేసిన విషయం విధితమే. కాల్వల ఆధునీకరణ దిశగా అడుగులు వేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

ఉత్సాహంగా గ్రామ సభలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ గ్రామ సభలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు ప్రతి గ్రామంలోనూ నిర్వహించేందుకు అధికారులు చేపట్టిన కసరత్తు తొలి ప్రయత్నంలోనే మంచి ఫలితాలు వచ్చాయి. పంచాయతీలకు నిధులు లేక గత కొన్నేళ్లుగా పాలన గాడితప్పిన విషయం విధితమే. ఆర్థిక సంఘం నిధులు సైతం గత ప్రభుత్వం విద్యుత్ బిల్లులకు జమ చేయటంతో అభివృద్ధి కుంటుపడింది. నూతన ప్రభుత్వం పంచాయతీలలో చేపట్టబోయే కార్య క్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం తోపాటు ఉపాధి హామీ ద్వారా ఉపాది అందించే అవకాశాలను వివరించింది. అయితే సకాలంలో నిధులు విడుదల చేసి కార్యక్రమాలు చేపట్టినట్లయతే గ్రామాభివృద్ధి దిశగా అడుగులు పడే అవకాశాలు న్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



ఆందోళనకు గురి చేసిన ఫార్మా కంపెనీ ప్రమాదం

అనకాపల్లి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటన కలచివేసింది. ఉమ్మడి జిల్లాకు చెందిన వారు కూడా ఈ ప్రమాదంతో మృత్యువాత పడిన విషయం విధితమే. ఈ దుర్ఘటనతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. గతంలో జిల్లాలోనూ ఇటువంటి ఘటనలు జరిగాయి. తాజా ఘటన అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని అద్దం పడుతోంది. జిల్లాలోనూ అనేక పరిశ్రమలు ఉన్నాయి. లక్షలాది మంది కార్మికులు పరిశ్రమలలో ఉపాది పొందుతున్నారు. అధికార యంత్రాంగం ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

జర్నలిస్ట్‌కు ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆర్థిక సాయం



బాధితుని కుటుంబానికి చెక్కును అందిస్తున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన అభయ్ దినపత్రిక ఎడిటర్ వై.శ్రీనివాసరావుకు ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా బృందం ఆర్థిక సాయాన్ని అందించింది. శనివారం నగరంలోని అరుణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీనివాసరావును ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్‌రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, ఇతరులు అరుణ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హిమబిందు చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పుర్రె త్రినాథ్, రాంజీ పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

జిల్లా పశు సంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని కట్టమూరులో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాండ్రకోట పశు వైద్యాధికారి డాక్టర్ నవీన్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు ఎక్కువగా గాళ్ల వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులు మరణించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి రాకుండా నిరోధ టీకాలు వేయించాలన్నారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ బర్రె నాగేశ్వరరావు, కె.వెంకట్రావు, బి.సూరిబాబు, వి.అప్పారావు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు మందులు అందజేస్తున్న వైద్యులు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి. పిఠాపురం వారి కోర్టులో
I.P.No. 14/2023

Between
గాది రాజబాబు ...పిటీషనరు
మరియు
కరణం శ్రీను మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు

R-7. Sri Karanam Suribabu, S/o. Satyanarayana, Residing at beside Vinayaka Temple, Managayyarao Petta, Pitapuram, Kakinada District, Andhra Pradesh-533450
R-9. Sri Alladi Bhaskar Rao, S/o. Nookaraju, Residing at C/o, Lankala Srinuvas, Ganesh Pan Shop[, Saibaba Gudi Center, Pithapuram, Kakinada District, Andhra Pradesh-533450.
R-10. Sir. L.Yesu, S/o. Satyanarayana, Residing at C/o. Seetayya Gari Tota to Vegetable Market, Mutton Shop, Second Shop, Pitapuram, Kakinada District, Andhra Pradesh-533450.
R-13. Sri. Gowthu Siva, S/o. Bhandra Rao, Residing at C/o. Gowthu Srinu, Chinicenter, Beside Vinayaka Temple, Aratipallu Business, Pitapuram, Kakinada Distract, Andhra Pradesh-533450.
R-14. Sri Karnam Veera Raju, S/o. Satyanarayana, Hindu, Residing at Near Ramalayam, Pitapuram, Kakinada district, Andhra Pradesh-533450.
R-15. Sri Sudha Veera Babu, S/o. Rambabu, Residing at Near Ambedkar Stature, Ramalayam, Pithapuram, Kakinada District, Andhra Pradesh-533450.
R-16. Sri Narla Srinu, S/o. Sathibabu, Residing at Near Ambedkar Stature, Pitapuram, Kakinada District, Andhra Pradesh-533450.

పై నెంబరు పిటీషన్ పిటీషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా ప్రకటించమని కోరుచూ పిటీషనరు దాఖలు చేసుకొనగా, పై నెంబరు పిటీషను శ్రీ కోర్టువారు ది.27-08-2024 తేదీకు మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున శ్రీ కోర్టు వారు ఎదుట ఉదయం గం॥ 10-30 లకు స్వయముగా గానీ , ప్లీడరుగారి ద్వారాగానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 27-08-2024

కందా వెంకట రమణ
అడ్వకేట్,
పిఠాపురం.
9346330567

డ్రగ్స్ వినియోగంతో జీవితాలు నాశనం

ప్రజాశక్తి - గండేపల్లి

మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని డిఎస్‌పి లతాకుమారి అన్నారు. శనివారం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలోనూ డ్రగ్స్‌కు బానిసలు కావద్దని సూచించారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. డ్రగ్స్ కేసుల్లో బుక్ అయితే చట్టపరంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ ఎస్.లక్ష్మణరావు, ఎస్ఐ యువి.శివనాగబాబు, ఆదిత్య యాజమాన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 58/2024 IN
O.S.No.45/2024

1. శ్రీమతి.కొప్పిశెట్టి కృష్ణవేణి ...పిటీషనర్/వాది
మరియు
1. శ్రీ. పోలిశెట్టి శ్రీనివాసరావు S/o గనేశ్వరరావు, వయస్సు 64 సం॥ వ్యాపారం, పెనకనమెట్ట గ్రామం, కొవ్వూరు మండలం
2. శ్రీ కొలిశెట్టి సూర్యచంద్రరావు @ సూర్యచంద్రం ...రెస్పాన్డెంట్స్ / ప్రతివాదులు

పై నంబరు దావా మరియు పిటిషన్లో 1వ రెస్పాన్డెంట్/1వ ప్రతివాది విషయము తెలుసుకొని సమన్లు నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు 1వ రెస్పాన్డెంట్/1వ ప్రతివాదికి పై అమలు జరగవలసిన సమన్లు, నోటీసులు పేపరు ప్రకటనల ద్వార తెలియచేయుటకు పిటీషనర్/వాదికి అనుమతి జారీ చేసినారు, కనుక 1వ రెస్పాన్డెంట్/1వ ప్రతివాది, పై నంబరు **I.A.No.58/2024 IN O.S.No.45/2024** దావా మరియు పిటిషన్లో వ్యక్తిగతంగా గాని న్యాయవాది ద్వారాగాని ది.**06-09-2024**వ తేదీన ఉదయం **10.30** గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్న ఎడల తెలియచేయవలెనని, లేని ఎడల 1వ రెస్పాన్డెంట్/1వ ప్రతివాది పై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వార తెలియ చేయటమైనది.

నిమ్మగడ్డ పుల్లారావు
న్యాయవాది
కొవ్వూరు
కొవ్వూరు
వాయిదాతేదీ 06-09-2024

INTH COURT OF THE HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM
O.S.No. 149 / 2022

Between
Koripella Venkata Rayadu & Another ...Plaintiffs
And
Vytla Surya Chandra Prakash & Others ...Defendants

5th ప్రతివాది
Koripella Naga Satish, S/o Late Ramakrishna Rao, aged 32years, r/o. Near Saibaba Temple, Sivala Village, K.Gangavaram Mandal, E.G.Dt. Ramachandrapuram PJCJ
8th ప్రతివాది
J.Sridevi, w/o.Mastanarao, aged 44year, c/o Vytla Surya Chandra Prakash, r/o D.No.30-105, Gavara Stree, Narsipatnam, Visakhapatnam District, Narsipatnam PJCJ.
9th ప్రతివాది
K.satya, s/o Prasad, aged 43years, c/o Vytla Surya Chandra Prakash, r/o D.No.30-105, Gavara street, Narsipatnam, Visakhapatnam District, Narsipatnam PJCJ.

పై నెంబరు గ్రంథంలో పై వాది పరిహారం నిమితం పై కోర్టులో మీపై దావాను దాఖలు చేయగా సదరు కోర్టువారు అనేక పర్యయములు దావా సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు అమలు జరుపుటకు ది.వి 27-08-2024 తేదీన ఉదయం 10-30 ని॥లకు హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయ్యగలరు.

V.GOPALARAO
B.V.V.S.Kameswararao,
Advocates, Ratnampeta
Ramachandrapuram
రామచంద్రాపురం
23-08-2024.

విలీనం సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

అర్బన్ గ్రామాలను నగర పాలక సంస్థలో విలీనం చేసేందుకు అర్బన్, రూరల్ నియోజకవర్గాల ఎంఎల్‌ఎలు చొరవ చూపాలని పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు శనివారం ఓ ప్రకటనలో కోరారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడే గెజిట్ ద్వారా అర్బన్ గ్రామాలను విలీనం చేస్తూ గవర్నర్ ఆర్డినెన్సు వచ్చిందన్నారు. అయితే సాంకేతిక కారణాలతో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేనాటికి విలీన ప్రక్రియ జరగలేదన్నారు. అర్బన్ గ్రామాల విలీన ప్రక్రియ జరగకపోవడంతోనే నగర పాలక సంస్థకు పాలకవర్గం లేకుండా పోయిందన్నారు. గతంలో విలీనం చేసిన టిడిపితో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున తక్షణమే సాంకేతికంగా ఉన్న సమస్యలను అధిగమించి విలీన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. గత 13 ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉండిపోయిన 6 గ్రామాలను తక్షణమే నగర పాలక సంస్థలో విలీనం చేసేందుకు ప్రస్తుత అర్బన్, రూరల్ ఎంఎల్‌ఎలు వనమాడి కొండ బాబు, పంతం నానాజీలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గత కొన్నేళ్లుగా అర్బన్ గ్రామాలను విలీనం చేయాలని కోరుతున్నా కదలిక లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినవి

వి.అలివేలు మంగాదేవి W/o. **వి.సత్యప్రసాద్**
మధుపాల ఎస్టేట్స్, షంషాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా
డాక్యుమెంట్ నెం: C.S.No.1942/2005
Douc No.1936/2005
ఒరిజినల్ జిరాక్స్ తీయుట కొరకు ఈనెల 21వ తేదీన రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున ఎవరికైనా ఈ డాక్యుమెంట్లు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.
డో.నెం.1-36-28/ఎ, రాజరాజేశ్వరి నగర్, ఐ.ఒ.బి.బ్యాంక్ దగ్గర, మెయిన్‌రోడ్, కొంతమూరు.
సెల్ : 93983 10233
81869 43463

జాబ్ మేళాలో 729 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక ఎస్ఎఫ్ఐ స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో 729 మందికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు వికాస పీడీ లచ్చారావు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను ఎంపీ టి.ఉదయ్‌శ్రీనివాస్, జెసి రాహుల్‌మీనా ప్రారంభించారు. 40 కంపెనీల నుంచి వచ్చిన ప్రతినిధులు నిరుద్యోగులను ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వర్మ, మర్రెడ్డి శ్రీనివాస్, కమిషనర్ ఎన్.కనకారావు, తహశీల్దార్ ఎస్ఎల్ఎన్.కుమారి పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
I.P.No. 19/2024

Between
Rayudu Ramachandra Naidu, S/o. Rayadu Bangaru Rao, Hindu, Aged 31 Years,Calling :Nil-, D.No.9-123/2, Gowthami Nagar, Rajamahendravaram ...Petitioner
AND
1 Yalamarthi Saibabu S/o.Veera bhadra Rao, Hindu, Aged 31 years, R/o. Tummalava, Rajamahendravaram.
2 Venturu Praveen Kumar, S/o. Gowri, Hindu, Aged 36 years, D.No.14-125/7, Satyanarayanapuram, Pidimgoyyi Post, Rajamahendravaram.
3 Nandarn Venkata Sai Siddhardh, S/o. Krishna, Hindu, Aged 28 years, D.No.19-2-1/142, Vambay Apartments, C/18, Opposite Church, Ademma Dibba, Rajamahendravaram.
4 Aditya Birla, rep., by Manager, Danavaipeta, Rajamahendravaram
5 Bajaj Finance, rep., by its Manager, Innespeta, Rajamahendravaram.
6 H.D.B, rep.by its Manager, A.V.Apparao Road, Rajamahe ndravaram.
7IDFC Bank Ltd., rep., by its Manager, J.N. Road, Rajamahendravaram.
8TVS, rep., by its Manager. Tilak Road, Rajamahendravaram.
9HDFC Pvt. Ltd.,rep., by its Manager,Danavaipeta,Rajamahendravaram.
10 Mobik.K., Mobile App., rep., by its Manager, Rajamahendravaram.
11 HDFC, rep., by its Manager, Danavaipeta, Rajamahendravaram.
12 ICICI Bank Ltd., rep., by its Manager, Danavaipeta, Rajamahendravaram.
13 Kotak Bank, rep.,by its Manager,Danavaipeta, Rajamahendravaram.
14 S.B.I., rep., by its Manager, Daravaipeta, Rajamahendravaram.
15 Yes Bank, rep., by its Managi, Danavaipeta, Rajamahendravaram.
16 Saladi Sridhar, S/o. Veera Babu. Hindu, Aged 29 years, D.No.16-160, New Bank Colony, Gas Godown, Kothapeta Konaseema District.
17 Kanakala Veera Narayana Rao, S/o. Ammirraju, Hindu, Aged 31 years, D.No.17-171, Santhosh Nagar, Kothapeta, Konaseema District.
18 Siriginidi V.V.N. Durga Prasad, S/o. Venkata Subbarao, Hindu, Aged 30 years, D.No.61-17-15/1, Sairam Street, Ramalingeswara Nagar, Vijayawada Urban, Krishna District.
19 Hero Motor Finance, rep., by its Proprietor, Vijayawada. Krishna District.
...Respondentes

పై గ్రంథములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 29-8-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.

ఎస్.వి.ఎస్.కృష్ణప్రసాద్
ఎన్.ఎస్.గణేష్
అడ్వకేట్లు, రాజమండ్రి 9848067468
రాజమండ్రి
12-8-24

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 25/2024

పార్టీలు:
1. నాగలక్ష్మి శారీస్, రిప్రజెంటెడ్ బై ప్రొప్రయిటర్: కొల్లి మల్లిబాబు, (తండ్రి): శివయ, డోరు నెం. 45-29-37/8/3రు, యమ్.జి.డబ్ల్యు.సి. మార్కెట్, తాడితోట, రాజమహేంద్రవరం.
2. కొల్లి మల్లిబాబు, (తండ్రి) శివయ్య, డోరు నెం. 45-29-37/8/3రు, యమ్.జి.డబ్ల్యు.సి. మార్కెట్, తాడితోట, రాజమహేంద్రవరం. -పిటీషనర్లు

మరియు

1. Vanisika Creations, Rep. by Proprietor, Anil Kumar Roop Chand Madrecha, D.No.2008, Sivashakthi Textiles Market, Ring Road, Surat-2, Gujarath State.
2. Vybhav Silk Emporium, Rep. by Proprietor, Vybhav Kumar, D.No.5/1, 2nd Floor, Muniyappa Mansion, Bettappa and Pillappa Lane, Corner Building, Nagarthipet, Bangalore-560 002, Karnataka State.
3. Angvastre, Rep. by Proprietor Meenadevi Bothra, 2nd Floor, Global Textile Market, 2512 Ring Road, Surat-2, Gujarath State.
4. Shree Nakoda Fashions, Rep. by Proprietor, Kanthilala, Gokul chandjee Jain Shop No.3058 to 3061, New TT-2, Market B/H, Jashy Market, Ring Road, Surat-2, Gujarath State.
5. Adhikar Silk Mills, Rep. by Proprietor, Ganesh Bai Punamchand Jain, D.No.600 to 601, Basement, Sivashakthi Market, Surat-395 002, Gujarath State.
6. Akanksha Silk Mills Private Limited, Rep. by Proprietor, Akanksha, V-1137, Surath Textiles Market, Ring Road, Surat-2, Gujarath State.
7. Vijay Ratna Textiles, Rep. by Proprietor, Himmathlal, D.No.K-3, New TT Market, Ring Road, Surat-2, Gujarath State-595002.
8. Ambay Silk Mills, Rep. by Proprietor, Malaramji Parasmal, D.No.590, Basement, Sivashakthi Textiles Market, Ring Road, Surat-2, Gujarath State- 24
9. Sri Vinayak Textiles, Rep. by Proprietor, Prathiksha Bothra, Shop No.92 to 91, Lower Ground, Silk City Market, Ring Road, Surat-2, Gujarath State.
10. Kushi Designer, Rep. by Proprietor, Nisha Ben Dileep Bai, D.No.1114, Sivashakthi Textiles Market, Ring Road, Surat-2, Gujarath State.
11. Maa karni Tex Fab, Rep. by Proprietor, Northmal Kela, D.No. 117 to 118, Sivashakthi Textiles Market, Ring Road, Surat-2, Gujarath State.
12. Maa Tex Fab, Rep. by Proprietor, Magraj Rathi, D.No.117 to 118, Sivashakthi Textiles Market, Ring Road, Surat-2, Gujarath State.
13. Manish Trading Company, Rep. by Proprietor, Ramakishan Chandalal Gorg, D.No.622 to 623, Sivashakthi Textiles Market, Ring Road, Surat-2, Gujarath State.
14. KALP Fashions, Rep. by Proprietor, Ankush Babulal Jain, D.No.4007, Shreeji Market, Near Abhishek Market, Ring Road, Surat-2, Gujarath State.
15. Sambhav Selections, Rep. by Proprietor, Sandeep Kanthilala Jain, D.No.4056, 2nd Floor, Sivashakthi Textiles Market, Ring Road, Surat-2, Gujarath State.
16. Thimmanna Textiles, Rep. by Proprietor, Avala Tirumalleswara Rao, Shop No.128, Mahatma Gandhi Whole Sale Cloth Complex, Thadithota, Rajamahendravaram-3, East Godavari District.
17. Ameena Sarees, Rep. by Proprietor, Nazeer Ahmad, D.No.21-1-582/B, Inside Jaju Sarees, 94 Bus stop, Rikadgung, Hyderabad-2, Telangana State.
18. S.Rajendra Kumar Whole Sale Silk Depot, Rep. by Proprietor, Ravindra Kumar Harishchandar, D.No.21-2-644/10, S.N. Market, Urdugalli, Patel Market, Hyderabad-2, Telangana State. dest sb
19. Pioneer Textile Processors, Rep. by Proprietor, Deepak Kumar Jain, Junagudh Road, B/H Lions School, Jetpur 360 370, Gujarath State.
20. Balam Naresh Silks, Rep. by Proprietor, Balam Naresh. D.No.5, Paras Market, 10-Appajirao lane, CT Street Cross, Bangalore - 560002.
21. Rajasthan Industries, Rep. by Proprietor, Malhothra, E-90, Industrial Area, 2nd Phase, Pali-Marvari, Rajasthan State.
22. Sri Sai Sankalp Shop, Rep. by Proprietor, Pokala Venkateswara Rao, Shop No.83, Mahatma Gandhi Whole Sale Cloth Complex, Dwarapudi Village, Mandapeta Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
23. Durga Sarees, Rep. by Proprietor, Vemadevi Lakshmikanth Tibra, 1st Floor, Durga House, FP48, Behind Sai Khathi Market, Near Water Tanks, Umarwada, Ring Road, Surat, Gujarath State.
24. Kishore Textiles, Rep. by Proprietor, Surya Kumari Moturi, D.No.45-29928/ 1, 1st Floor, Ambedkar Nagar, Thadithota, Rajamahendravaram-3, E.G. Dist.
25. Venkata Siva Textiles, Rep. by Proprietor, Vishnuchakradhari Moturi. D.No.45-29-28/1, Ground Floor, Ambedkar Nagar, Thadithota, Rajamahendravaram.
26. Durga Fashion House, Rep. by Proprietor, Surkanth, Radheshyam Tibra, Lower Ground, Durga House, Near Someswara Market, Opposite Sidhi Vinayaka house, Ring Road, Surat-2, Gujarath State.
27. Veena Silk Mills, Rep. by Proprietor, Shanthilal, Heeralal Suthar, D.No.4094 Sivashakthi Market, Ring Road, Surat-2, Gujarath State.
28. Balaji Textiles, Rep. by Proprietor, Kumari Seemala, Shop No. 132, Mahatma Whole Sale Cloth Market, Upstairs, Thadithota, Rajamahendravaram.
29. Centurion Associates, Rep. by Proprietor, Lalith Kumar Mohandas Gulbani, S-4004, 4th Floor, J.J.A/c Market, Ring Road, Surat, Gujarath State.
30. Jammudevi Collections, Rep. by Proprietor, Dheeraram, Chogaram Prajapathi, Shop No.2, Opp: Axis Bank, Near Saibaba Mandir, Sec.39, BK No.1871, Uthasnagar-421 005
31. M. Dinesh Text, Rep. by Proprietor, Muthu Samy Jyothi, 2/313, Parama Siva Goundempalyam, Near KSR College, Kuchi Palyam Post 637 215, Tirchegonde Taluq, Namakkal District, Tamil Nadu State.
32. Sri Bhadragiri Textiles, Rep. by Proprietor, Indrani. D.No.3-M, Vdakkadu 101 (Jet), Narayana Nagar, B.Komarapalayam-638 183, Namakkal District, Tamil Nadu State.
33. Sri Radha Krishna Textiles, Rep. by Proprietor, Giduthuri Radha Krishna, ins D.No.45-31-36/1, 1st Floor, Mahatma Gandhi Whole Sale Cloth Market, East Road, Thadithota, Rajamahendravaram-3, East Godavari District.
34. S. Ravi Shankar Cut Pieces, Rep. by Proprietor, Gonana Deepthi Shop No.143, Mahatma Gandhi Whole Sale Cloth Market, East Road, Thadithota, Rajamahendravaram-3, East Godavari District.
35. Balaji International, Rep. by Proprietor, Hakaram, Kesaram Chowdary, D.No.3013, 3rd Floor, Abhishek Market, Ring Road, Surath-2, Gujarat State.
36. N.R. Sarees, Rep. by Proprietor, Rithesh Kumar Agrawal. Rauza Bazar, Sadar Chowk, Pomounath Bhanjan, District Mala - 275 101, Uttar Pradesh State.
37. Ramgopal and sons, Rep. by Proprietor, Samas, 1st Floor, CK-13/17, Shivam Market, Sattichautre, Varanasi-221 001, Uttar Pradesh.
38. Samta Prints, Rep. by Proprietor, Harsh Kamalesh Jain, Z2191, 1st Floor, Surath Textile Market, Ring Road, Surat, Gujarat State.
39. Tanweer Creations, Rep. by Proprietor, Tanweer Ahmad, B-18/170, Talab, Bhelpur, Uttar Pradesh state-221 010.
40. Kishore Textiles, Rep. by Proprietor, Kishore, Murali Market, Sangham Gal, Rauze, Maunath Bhanjan- 275101.
41. Siddh Creations, Rep. by Proprietor, Vinod Kumar Champalal Solanki, 90, Lalwani Mansion, 2nd Floor, Room No.34, Keval Cross Lane, No.2, Tadiseth Agiary Lane, Mumbai-400 002.
42. Lakshmi Durga Traders, Rep. by Proprietor, Durga, Shop No.99, Dwarapudi dhi Village, Mandapeta Rural Mandal, Dr. B.R. Ambedkar Konaseema District.
43. Unnathi Text Prints, Rep. by Proprietor, Bavin Harshad Bai Pandya, Manali P00 Print, B/H, Lions School, Jungadh Road, Jetpura-360 370.
44. Abhinandan Crations, Rep. by Proprietor, Bobangar chand Kaluramji Vedera, D.No.3113, Shivashakthi Textiles Market, Ring Road, Surat-395 002, Gujarat State.
45. Sai Raju Textiles, Rep. by Proprietor, Vijay Kumar Chandrakanth Bai Devakar, D.No.B-25, B-30 to 31, Saidharshan Textiles Market, Ring Road, Surat-395 002, Gujarat State.
46. Avishkar Silk Mills, Rep. by Proprietor, Sangeetha Devi Heeralal Vadedhare, D.No.419, 4th Floor, Textiles Tower, Ring Road, Surat-395 002, Gujarat State.
47. Shivali Textiles, Rep. by Proprietor, Ramesh Kumar Mohan Bai Ghadiya, B/H, Uttardarwaj, Opp: Khodiyar Mandir, Navagadh, Jetpur-360370
48. Manjushree Cotton Mills, Rep. by Proprietor, Manjudevi Doshi. D.No.P/P, ube Pali, Marwar, Rajasthan State 306 401.
49. Sarvam Saries, Rep. by Proprietor, Yogesh Bai, Nagji Bai Jadavani, D.No.101 to 104, 1st Floor, Sri Balaji Textiles Market, Opp: Golwala Market, Ring Road, Surat, Gujarat State.
50. V. Raj Raj Prints, Rep. by Proprietor, Paroshotham Bai, Biksha Bai Butani, Near Kenel Dasiji Van, Daspara, High Way Road, Jetpur-360 370.
51. Pushpak Fabrics, Rep. by Proprietor, Akash Kumar Rupchand Madrecha, 60 D.No.2076, Upper Ground, Sivashakthi Market, Ring Road, Surat-395 002, Gujarat State.
52. Pushpa Sarees, Rep. by Proprietor, Mayurkosthar Chand Bhaya, D.No.B-2136, Surat Textile Market, Ring Road, Surat-395 002, Gujarat State.
53. V. Darshan & Co, Rep. by Proprietor, Babitha Punamchand Jain, D.No.3032308, New Lucky Market, Ring Road, Surat-395 002, Gujarat State.
54. Guyera Textiles Pvt. Ltd., Rep. by Proprietor, Guyera, D.No.3-22 to 44, Basement, Rushab Textiles Tower, Ring Road, Surat-395 002, Gujarat State.
55. Senthil Ayyappa Silk Mills, Rep. by Proprietor, Durai Samy Senthil Kumar, D.No.1013 to 1014, Lower Ground, Shivashakthi Market, Ring Road, Surat- 395 002, Gujarat State.
56. Anisetti Prakash, S/o. (Late) Lakshman Rao, D.No.76-7-7, Gorakshanapeta, 3rd Lane, Rajamahendravaram-533103, East Godavari District.
57. Koppula Gowri Shankar, S/o. Venkateswara Rao, D.No.45-2-32, Andhra Nagar, 1st Street, Near D.M.H. School, Rajamahendravaram, East Godavari District.
58. Pichuka Gangadhara Rao, Rajendra Nagar, Rajamahendravaram, East Godavari District. -రెస్పాండెంట్లు

పై పిటీషనర్లను ఇన్సాల్వెంట్లుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన ఇన్సాల్వెన్సీ పిటీషను పై కోర్టులో ది. 05-09-2024వ తేదీకు వాయిదా అయి వున్నది. కావున పై పిటీషనులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట **ది. 05-09-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను పిటీషనర్ల తరపున నిర్ధారింపబడును.

కె.వెంకటేశ్వరరావు
పిటిషనర్ తరపున అడ్వకేట్, డోరు నెం. 21-8-24,
యస్.సి.కమ్యూనిటీ హాలు ఎదురుగా
కోర్లమ్మపేట, రాజమహేంద్రవరం-533104
రాజమహేంద్రవరం
ది.13-08-2024